# భక్తి మకరందం

1

డాక్టర్ కప్పగంతు రామకృష్ణ

శ్రీరాఘవేంద్ర

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | గురువందనం | -9 |
| 2. | గురువైభవం | -15 |
| 3. | గురువు ఎందుకు? | -21 |
| 4. | చదివించిరి గురువులు | -27 |
| 5. | మహాగణపతిం భజే | -33 |
| 6. | గణపయ్య చెప్పే పాఠాలెన్నో | -37 |
| 7. | గణపతి తత్త్వం | -43 |
| 8. | అందాల రాముడు అందువలన దేవుడు | -48 |
| 9. | రామయ్యా...ఇదిగోనయ్యా సీతమ్మ | -53 |
| 10. | శ్రీసీతారామ కల్యాణ వైభవం | -58 |
| 11. | రెండక్షరాలు... రెండు శరాలు | -63 |
| 12. | ధర్మమార్గం... శ్రీరామచరితం | -71 |
| 13. | కోర్కెలెన్నో... పారాయణ ఒక్కటే | -76 |
| 14. | ఈ పేరు తలచినా చాలు | -83 |
| 15. | రుద్రాభిషేక వైభవం | -89 |
| 16. | పంచముఖాలు - అష్టమూర్తులు | -95 |
| 17. | సర్వకాల రక్ష... శివదీక్ష | -100 |
| 18. | శివపూజకు చిగురించిన... | -107 |
| 19. | రామా... వినుమా! | -113 |
| 20. | సంకల్పశక్తి | -120 |
| 21. | ఆది దంపతుల అలక | -127 |
| 22. | పాపాలన్నీ 'భస్మం' | -133 |
| 23 | కాలమహిమ | -140 |
| 24. | ప్రాణాయామం | -147 |
| 25. | కృష్ణా పుష్కరాలు - మన కర్తవ్యం | -152 |
| 26. | ఆరుచక్రాల్లో అనంత జీవితం | -163 |
| 27. | కింకర్తవ్యం? | -171 |




మనకు విద్య నేర్పిన ఉపాధ్యాయులు, ఆధ్యాత్మిక బోధకులు అంతా గురువులే. అయితే ఆత్మశోధన ద్వారా తనను తాను తెలుసుకొని, తద్వారా భగవంతుని తెలుసుకొనే స్థాయికి తన శిష్యులను తయారు చేయగల వారే అసలైన గురువులు. అందుకే ప్రతి ఒక్కరూ సద్గురువును ఆశ్రయించాలి. గురువును పరబ్రహ్మ స్వరూపంగా సంభావించే సంప్రదాయం మనది.

## గురువందనం

'ఏ మహాత్ముని రూపం నీకు మదిలో నిలిచిపోతుందో
ఏ సన్యాసి నీకు స్వప్నంలో కూడా కనిపించి
సన్మార్గాన్ని బోధిస్తాడో
ఏ సాధువు చెప్పిన ధర్మసూత్రాలు నీ మదిలో
నిలిచిపోతాయో
ఏ మహనీయుని దగ్గరకు వెళ్ళగానే నీ సందేహాలు
నివృత్తి అవుతాయో
ఏ వ్యక్తి దగ్గర నీకు ప్రశాంతత, ఆనందం
కలుగుతాయో
ఏ వ్యక్తిమీద నీకు నమ్మకం, గురి కలుగుతాయో
ఆ మహనీయుడే నీకు గురువు'

జీవితంలో ప్రతి వ్యక్తికీ ఏదో ఒక సందర్భంలో గురువు అవసరం ఉంటుంది. శిష్యులు లేని గురువులు ఉండవచ్చు గానీ గురువు లేని శిష్యులుండరు.

జగద్గురువైన శ్రీకృష్ణుడు సైతం సాందీపని మహర్షికి శిష్యుడై గురుశుశ్రూష చేశాడు. ఆయనే కురుక్షేత్ర

సంగ్రామారంభంలో అర్జునునికి గురువై నిలిచి గీతోపదేశం చేసాడు. అందుకే కృష్ణం వందే జగద్గురుం అంటాం.

మనకు విద్య నేర్పిన ఉపాధ్యాయులు, ఆధ్యాత్మిక బోధకులు అంతా గురువులే. అయితే ఆత్మశోధన ద్వారా తనను తాను తెలుసుకొని, తద్వారా భగవంతుని తెలుసుకొనే స్థాయికి తన శిష్యులను తయారు చేయగల వ్యక్తే అసలైన గురువు.

అందుకే ప్రతి ఒక్కరూ సద్గురువును ఆశ్రయించాలి.

గురువును పరబ్రహ్మ స్వరూపంగా సంభావించే సంప్రదాయం మనది. యుద్ధరంగం మధ్య విషాదయోగంలో పడ్డ అర్జునుడికి **'సుఖదుఃఖే సమైకృత్వా'** అంటూ గీతోపదేశం చేసిన శ్రీకృష్ణుడిని మనం **'జగద్గురువు'**గా భావిస్తాం. అద్వైతబోధ చేసిన ఆదిశంకరులు మరో జగద్గురువు.

శిల వంటి శిష్యుడిని శిల్పంగా మలిచే శిల్పి గురువు.

'గు' అంటే చీకటి, 'రు' అంటే పోగొట్టేది. అజ్ఞానాంధకారాన్ని పోగొట్టేవాడు గురువు కాబట్టి, మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాత గురువు పూజనీయుడవుతున్నాడు.

అధర్వణ వేదంలోని శిష్టాచార సంప్రదాయం ప్రకారం- చదువు ప్రారంభించే ముందు శిష్యుడు మొదటగా ఇష్టదేవతా ప్రార్థన చేస్తాడు. ఆ తర్వాత 'స్వస్తినో బృహస్పతిర్దదాతు' అంటూ గురువును స్మరిస్తాడు.

మహాభారతం అరణ్యపర్వంలో యక్షుడు 'మనిషి మనీషి ఎలాగవుతాడు?' అనడిగినప్పుడు- 'అధ్యయనం వలన... గురువుద్వారా' అని సమాధానం చెబుతాడు ధర్మరాజు. లోకానికి ఆరాధ్యుడైన శ్రీరామచంద్రుడు కూడా విశ్వామిత్రుడి ముందు చేతులు జోడించి నిలబడి ఉండేవాడు. సమాజంలో గురుస్థానం అంతటి ఘనమైనది కనుకనే శ్రీకృష్ణుడు తన గురువుగారైన సాందీపునికోసం అతని మృతశిశువును తిరిగి తెచ్చి ఇచ్చే శ్రమ తీసుకున్నాడు.

**గురువు - లక్షణాలు**

గురువు అనే స్థానం ఎంతో పవిత్రమైంది. ఆ స్థానంలో కూర్చోవాలంటే కేవలం విద్యారూపంలో ఉన్న పాండిత్యం, ప్రతిభ సరిపోవు. అందుకు మరెన్నో ఉత్తమ



## గురువు ఎందుకు?

**చా**ణక్యుడు చేతిలో రూపుదిద్దుకున్న శిల్పం చంద్ర గుప్తమౌర్యుడు.

సమర్థరామదాసు తయారుచేసిన వీరఖడ్గం శివాజీ.

రామకృష్ణపరమహంస అందించిన ఆధ్యాత్మిక శిఖరం వివేకానందుడు.

భారతీయ గురుశిష్య శక్తికి వీరంతా ఉదాహరణలు మాత్రమే. ఆదిదేవుడితో మొదలైన గురుపరంపర వేద వ్యాసుడితో సుసంపన్నమైంది. నేటికీ కొనసాగుతూనే ఉంది. సనాతన ధర్మాన్ని పరంపరాగతంగా పరిరక్షిస్తున్న ఆ గురుదేవులను స్మరించుకుందాం..

అజ్ఞానపొరలు తొలగించి.. జ్ఞానదీప్తిని వెలిగించేవాడు గురువు. 'గు' అంటే చీకటి, 'రు' అంటే పోగొట్టేది అని అర్థం. అలాంటి గురువును దైవం కన్నా ఎక్కువగా ఆరాధించే సంస్కృతి మనది.

మహాభారతం అరణ్యపర్వంలోని యక్షప్రశ్నల ఇతి వృత్తంలో యక్షుడు 'మనిషి మనీషి ఎలా అవుతాడు?'

**గురువంటే కేవలం ఆధ్యాత్మిక విద్యల్ని, లౌకిక జీవనానికి ఉపకరించే విద్యల్ని బోధించే ఆచార్యుడు కాదు. సమాజమే దేవాలయం, సమాజ హితమే భగవదనుగ్రహ కారకమని, పరోపకారమే పరమేశ్వరుడికి ప్రీతికరం అని చెప్పి, ఆచరించి సామాజిక జాగృతిని కలిగించిన గురువులు ఎందరో ఉన్నారు. వారి బోధలు, దార్శనిక సూత్రాలు చైతన్య స్ఫోరకాలు.**

డాక్టర్ కప్పగంతు రామకృష్ణ

అని ధర్మరాజును ప్రశ్నిస్తాడు. 'అధ్యయనం వల్ల, గురువు ద్వారా' అని సమాధానం చెబుతాడు ధర్మరాజు. గురువుకు ఉన్న శక్తి అంతటి గొప్పది.

**జాతికి అంకితం**

ఆధునిక కాలంలోనూ ఎందరో గురువులు తమ అపారమైన శక్తి, మేధస్సుతో శిష్యులను తయారుచేసి, వారి ద్వారా మనదేశాన్ని కాపాడారు. ప్రగతిపథంలో నడిపించారు. చాణక్యుడు గురుస్థానంలో ఉండి చంద్రగుప్తమౌర్యుడికి ధర్మరాజ్య స్థాపన కోసం మార్గనిర్దేశం చేశాడు. పతంజలి పుష్యమిత్రుడిని కర్తవ్యోన్ముఖుడిని చేశాడు. విద్యారణ్యుడు భారతీయ సంస్కృ తీ పరిరక్షణాభిలాషను హరిహర, బుక్కరాయ సోదరుల్లో ప్రజ్జ్వలింపజేశాడు. సమర్థ రామదాసు శివాజీ వంటి చురకత్తిని మనదేశానికి అందించాడు. తన ఉపన్యాసాలతో భారతీయ హృదయాలను చైతన్యవంతం చేసిన వివేకానందుడిని రామకృష్ణ పరమహంస గురుస్థానంలో ఉండి, మనకు అందించాడు. భగవాన్ రమణమహర్షి, నడిచేదైవంగా ప్రసిద్ధిపొందిన కంచి కామకోటి పరమాచార్య చంద్రశేఖరేంద్ర సరస్వతీమహాస్వామి... ఇంకా ఎందరో గురువులు తమ బోధనలతో మనదేశాన్ని ధర్మమార్గంలో నడిపిస్తున్నారు.

**ఎందరో మహానుభావులు**

గురువంటే కేవలం ఆధ్యాత్మిక విద్యల్ని, లౌకిక జీవనానికి ఉపకరించే విద్యల్ని బోధించే ఆచార్యుడు కాదు. సమాజమే దేవాలయం, సమాజ హితమే భగవదనుగ్రహ కారకమని, పరోపకారమే పరమేశ్వరుడికి ప్రీతికరం అని చెప్పి, ఆచరించి సామాజిక జాగృతిని కలిగించిన గురువులు ఎందరో ఉన్నారు. వారి బోధలు, దార్శనిక సూత్రాలు చైతన్య స్ఫోరకాలు. అలాంటి ఎందరో మహానుభావుల్లో వీరు కొందరు..

**సంత్ ఏక్‌నాథ్:** తనను తాను అన్ని జీవరాశుల్లో దర్శించాలనే భగవతత్త్వాన్ని ఆదర్శంగా స్వీకరించిన వాడు సంత్ ఏక్‌నాథ్.

పాండురంగడి భక్తుడిగా ప్రతి అణువులో విఠల దర్శనం చేశాడు. కులవ్యవస్థను నిరసించి, సర్వత్రా సమత్వ సాధనను ఆచరించి మహనీయుడిగా ఏక్‌నాథ్ చరితార్థుడయ్యాడు. పరోపకారమే పాండురంగడి పూజ అని చాటిచెప్పాడు.

**కబీర్ దాసు:** అన్ని మతాల్లోని అంధవిశ్వాసాల్ని బహిర్గతం చేసి.. నిజభక్తి ఎలా



## మహాగణపతిం భజే

ఆయన వదనం ఓంకారం...

ఆయన మాట శ్రీకారం...

ఆయన పూర్ణసృష్టికి సంకేతం. అతి గొప్ప ఆధ్యాత్మిక తత్త్వం ఆయనదేనంటూ శాస్త్రాలు, ఉపనిషత్తులు వివరిస్తున్నాయి. యోగ గణపతిగా ఆయన ప్రాధాన్యాన్ని యాజ్ఞవల్క్యస్మృతి చెబుతోంది.

**'త్వం మూలాధారే స్థితోస్మి నిత్యమ్...త్వం యోగినో ధ్యాయంతి నిత్యమ్'...**

మానవ శరీరంలోని మూలాధారస్థానంలో ఉండే దైవానివి నీవే. యోగులందరూ ఎప్పుడూ నిన్నే ధ్యానిస్తూ ఉంటారని గణపతి అధర్వశీర్షం చెబుతోంది. యోగ శాస్త్రంలో వినాయకుడిని మూలాధారచక్రానికి అధిష్ఠాన దేవతగా భావిస్తారు. మూలాధారం వద్ద సుషుమ్న నాడి మూడు చుట్టలు చుట్టుకుని, పైన పడగ కప్పుకొని ఉన్న పాములా ఉంటుందని పతంజలి వెల్లడించారు. యోగి తన సాధన ద్వారా సుషుమ్నను మేల్కొలుపుతాడు.

**మనలో ఉన్న దురాలోచనలు తొలగితే మంచి బుద్ధి కలుగుతుంది. ఎప్పుడైతే మంచి బుద్ధి కలుగుతుందో అప్పుడు మనసు శాశ్వతమైన ముక్తిస్థానాన్ని కోరుకుంటుంది. గణపతి ఆరాధన ద్వారా మంచి బుద్ధి వస్తుంది. మోక్షం వైపు మనిషి సాధన జరుగుతుంది. గణపతి ఉపాసనలోని అంతరార్థం, ఆయన తత్త్వం ఇదే.**

దీంతో మిగిలిన అయిదు చక్రాలూ ఉత్తేజితం అవుతాయి. ఈ క్రియవల్ల హంసలా మనిషిలో సంచరించే ప్రాణవాయువు సహస్రార కమలాన్ని చేరుకుంటుంది. అప్పుడు ఆత్మ పరమాత్మ ఏకమవుతాయి. ఈ యోగప్రక్రియ మొత్తానికి సూత్రం మూలాధారం. ఆ చక్రానికి అధిష్ఠానదేవత గణపతి.

**అక్షర గణపతి**

గజవదనం ఓంకారాన్ని సూచిస్తుంది. 'అ'కారం నుంచి 'క్ష'కారం వరకు ఉన్న అక్షరాలను కంఠం మొదలు చరణాల వరకు వివిధ అంగాలుగా భావించిన మన మహర్షులు 'అక్షర గణపతి'ని ఆవిష్కరించారు.

అక్షర స్వరూపమైన గణపతిని ఆరాధించడం అంటే అక్షరాల్ని ఉపాసించటమే అవుతుంది. అక్షరం అంటే నాశనం కానిది అని అర్థం. నాశనం లేనిది జ్ఞానం ఒక్కటే. గణపతి ఉపాసన అంటే జ్ఞానాన్ని ఉపాసించటమే అవుతుంది.

మన శరీరంలో సుషుమ్నతో పాటు ఇడ, పింగళ అనే నాడులు ఉంటాయి. వీటిలో 'ఇడ' బుద్ధికి, 'పింగళ' సిద్ధికి సంకేతాలు. సుషుమ్న ఎప్పుడూ ఇడ, పింగళతో కలిసే ఉంటుంది. అంటే, మూలాధార అధిపతి అయిన గణపతి సిద్ధి, బుద్ధితో కలిసి ఉంటాడన్నమాట. గణపతికి సిద్ధి, బుద్ధి భార్యలు అనడంలో అంతరార్థం కూడా ఇదే. మనలో ఉన్న దురాలోచనలు తొలగితే మంచి బుద్ధి కలుగుతుంది. ఎప్పుడైతే మంచి బుద్ధి కలుగుతుందో అప్పుడు మనసు శాశ్వతమైన ముక్తిస్థానాన్ని కోరు కుంటుంది. గణపతి ఆరాధన ద్వారా మంచి బుద్ధి వస్తుంది. మోక్షం వైపు మనిషి సాధన జరుగుతుంది. గణపతి ఉపాసనలోని అంతరార్థం, ఆయన తత్త్వం ఇదే.

యోగశాస్త్రం ప్రకారం మానవశరీరంలోని మూలాధారంలో త్రికోణ యంత్రం ఉంటుంది. దానికి అధిపతి గణపతి కాబట్టి యంత్ర శాస్త్రంలోనూ ఆయనదే తొలిస్థానం.

**భారతం ఆయన చేతుల మీదే**

వ్యాసమహర్షి మహాభారతాన్ని రాసే నేర్పు గణపతికే ఉందని భావించాడు. గణపతి కూడా సరేనన్నాడు. అయితే, వ్యాసుడు 'నేను చెప్పే ప్రతి శ్లోకాన్నీ పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాతనే రాయా'లంటూ నియమం పెట్టాడు.



## గణపతి తత్త్వం

వినాయకుడు అనే పేరు పలకగానే ఏదో తెలియని శక్తి మనల్ని ఆవహిస్తుంది. అంతులేని ఆనందం కలుగుతుంది. పసి బిడ్డల నుంచి పండు ముసలి వారి వరకు గణపతి లేదా వినాయకుడు అనగానే ఓ చైతన్యం తమని ఆవహించినట్లుగా భావిస్తారు. గణపతి తనకు మాత్రమే చెందిన దేవుడు. తన గోడు వింటాడు. తనకు ఏ కష్టం రానివ్వడని ప్రతి భక్తుడూ భావిస్తాడు. భక్తుల మనసుల్లో ఇంతగా సుప్రతిష్ఠమైన గణపతి ఆరాధనలో అనంతమైన ఆధ్యాత్మిక భావాలు నిక్షిప్తమై ఉన్నాయి.

ముద్గలపురాణంలో వినాయకచవితిపూజా నియమాల గురించి విస్తారంగా వర్ణితమై ఉంది.

కణ్వమహర్షి భరతుడికి గణపతి తత్త్వాన్ని, భాద్రపద శుక్ల చవితి వ్రతమహిమ గురించి వివరించినట్లు అందులో ఉంది. ప్రధానంగా మట్టిగణపతి ఎందుకు పూజించాలనే విషయాన్ని ముద్గలపురాణం స్పష్టంగా చెబుతుంది.

**మానవశరీరంలో ఉండే షట్చక్రాల్లో మొదటిది మూలాధార చక్రం. ఇది వెన్నుపూస ప్రారంభంలో ఉంటుంది. యోగశాస్త్రం ప్రకారం మూలాధార చక్రానికి గణపతి అధిష్ఠాన దేవత. మూలాధారం పృధ్వీతత్త్వం కలిగి ఉంటుంది. పృధివి అంటే భూమి. కాబట్టి, భూమికి సంకేతంగా మట్టితో గణపతిని చేసి, మూలాధారానికి అధిదేవత అయిన గణపతిని అర్చించాలి. దీనివల్ల గణపతి అనుగ్రహం సత్వరమే కలుగుతుంది.**

**మట్టి గణపతే ఎందుకు?**

ఆకాశం నుండి వాయువు, వాయువు నుంచి అగ్ని, అగ్ని నుంచి నీరు ఏర్పడ్డాయి. నీటి నుంచి భూమి ఏర్పడింది.

భూమి జడపదార్థం. నీరు ప్రాణాధార శక్తి. ఈ రెండు పదార్థాలు కలవటం వల్ల – అంటే జడపదార్థమైన భూమి చైతన్యం కలిగిన నీళ్ళతో చేరినప్పుడు ప్రాణశక్తి కలుగుతుంది. తద్వారా ఆహారపదార్థాలు, ఓషధులను మనకు అందిస్తుంది.

ఈ విధంగా ప్రాణాధార, జడశక్తుల కలయికతో సృష్టిసాగుతోందనటానికి సంకేతంగా గణపతి విగ్రహాన్ని మట్టి, నీరు కలిపి పూజించే విధానం ఏర్పడింది.

మట్టిగణపతిని పూజించటంలో యోగశాస్త్ర రహస్యాలు కూడా ఉన్నాయి. మానవశరీరంలో ఉండే షట్చక్రాల్లో మొదటిది మూలాధార చక్రం.

ఇది వెన్నుపూస ప్రారంభంలో ఉంటుంది. యోగశాస్త్రం ప్రకారం మూలాధార చక్రానికి గణపతి అధిష్ఠాన దేవత. మూలాధారం పృథ్వీతత్త్వం కలిగిఉంటుంది. పృథివి అంటే భూమి. కాబట్టి, భూమికి సంకేతంగా మట్టితో గణపతిని చేసి, మూలాధారానికి అధిదేవత అయిన గణపతిని అర్చించాలి. దీనివల్ల గణపతి అనుగ్రహం సత్వరమే కలుగుతుంది.

**పంచభూతాలకు ప్రతీక**

భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం అనే పంచభూతాల్లోని ప్రతి భూతంలోనూ, దాని తత్త్వం 1/2 వంతు, మిగిలిన నాలుగు భూతాల తత్త్వాలు ఒక్కొక్కటి 1/8 వంతుగా ఉంటాయి. ఉదాహరణకు భూమి– అందులో భూతత్త్వం 1/2 భాగం అయితే, 1/8 భాగం జలం, 1/8 భాగం అగ్ని, 1/8 భాగం వాయువు, 1/8 భాగం ఆకాశం ఉంటాయి. దీన్నే 'పంచీకరణం' అంటారు.

ఒక్కో తత్త్వానికి ఒక్కో అధిష్ఠానదేవత ఉంటారు.

భూతత్త్వానికి అధిష్ఠాన దేవత గణపతి, ఆకాశతత్త్వానికి ఈశ్వరుడు (శివుడు), జలతత్త్వానికి నారాయణుడు, అగ్నితత్త్వానికి అంబిక, వాయుతత్త్వానికి ప్రజాపతి (బ్రహ్మ) అధిదేవతలు. మనం పూజించే మట్టి విగ్రహంలో గణపతి తత్త్వం 1/2 భాగం ఉండగా, మిగిలిన దేవతల తత్త్వాలు 1/2 భాగం ఉంటాయి.



## రామయ్యా...ఇదిగోనయ్యా సీతమ్మ

**పెద్దలు కుదిర్చిన పెళ్లి కదా అని రామయ్య సీతమ్మను మరింతగా ఇష్టపడ్డాడట. తన వెంట నడచి వచ్చిన మహిళను ప్రేమగా చూసుకోవాల్సిన సందేశాన్ని రామయ్య, భర్తను అనురాగంతో, ప్రేమతో మాత్రమే తనవాడిని చేసుకోవాలనే సందేశాన్ని సీతమ్మ తమ వివాహం ద్వారా అందించారు. అందుకనే, సీతారాములు ఆదర్శ దంపతులయ్యారు.**

**బం**ధం కలిస్తే బంధుత్వం...పెనవేసుకున్న అనుబంధం అంతులేని సంతోషానికి కారణమవుతుంది.

మనుషుల మధ్య ఈ అనురాగ ముడులను వేసే ఓ ప్రక్రియ పెళ్లి.

వివాహం ఇద్దరు మనుషులనే కాదు, రెండు కుటుంబాలను కూడా కలుపుతుంది. అంతకు మునుపు పరిచయం లేని మనుషుల మధ్య ఆత్మీయతకు కారణమవుతుంది. ఎప్పుడో త్రేతాయుగంలో జరిగినట్లు భావించే సీతారామకల్యాణమూ అంతే... భార్యభర్తల బాధ్యతలు, అత్తమామల దీవెనలు, వియ్యంకుల మర్యాదలు... అప్పగింతలు, పలకరింపులు...

ఇలా ఎన్నో ఆత్మీయానురాగాలు అందులో అందంగా ప్రతిబింబిస్తాయి.

అందుకే ఆ కల్యాణం లోకానికి ఓ సంప్రదాయమైంది... మార్గదర్శనమైంది.. వాల్మీకి రామాయణంలోని ఈ ఘట్టాలు ఎప్పటికీ అపురూపాలే.

**ఆ శుభ తరుణంలో... పెళ్లి తర్వాత ప్రేమ**

నిజానికి శివధనుస్సును రామయ్య కావాలనో, సీతమ్మను వివాహం చేసుకోవాలనో ఎక్కుపెట్టలేదు. తన గురువైన విశ్వామిత్రుని ఆదేశం మేరకే శివధనుస్సుని ఎక్కుపెట్టాడు. ఆ తర్వాత కూడా నేరుగా సీతమ్మను స్వీకరించలేదు. తన తండ్రి దశరథుడు వచ్చి, జనకమహారాజుతో మాట్లాడి, ఇద్దరూ అంగీకరించిన తర్వాతనే సీతమ్మను వివాహం చేసుకోవటానికి ఇష్టపడ్డాడు. అలాగని, బలవంతపు వివాహం కూడా కాదు. సీతా రాములిద్దరికీ ఒకరంటే ఒకరికి వర్ణించలేనంత ప్రేమ.

**ప్రియాతు సీతా రామస్య దారాః పితృకృతా ఇతి ।**

**గుణాద్రూప గుణాచ్ఛాపి ప్రీతిః భూయోభివర్థత ॥** (వాల్మీకి రామాయణం)

పెద్దలు కుదిర్చిన పెళ్లి కదా అని రామయ్య సీతమ్మను మరింతగా ఇష్టపడ్డాడట. సీతమ్మ కూడా తన గుణగణాలతో రామయ్యకు తనపై ప్రేమ కలిగేలా చేసుకుందట. తన వెంట నడచివచ్చిన మహిళను ప్రేమగా చూసుకోవాల్సిన సందేశాన్ని రామయ్య, భర్తను అనురాగంతో, ప్రేమతో మాత్రమే తనవాడిని చేసుకోవాలనే సందేశాన్ని సీతమ్మ తమ వివాహం ద్వారా అందించారు.

అందుకనే, సీతారాములు ఆదర్శ దంపతులయ్యారు.

**మరి కల్యాణం ఆ రోజెందుకు?**

నిజానికి సీతారామ కల్యాణం ఉత్తర ఫల్గుణి నక్షత్ర యుక్త వైశాఖ శుద్ధ దశమి నాడు జరిగింది. కానీ 'మహతాం జన్మనక్షత్రే వివాహం' అంటుంది ఆగమ శాస్త్రం.

మహాత్ములు, అవతారమూర్తుల జన్మతిథి నాడు ఆ నక్షత్రంలో భక్తులు కల్యాణం చేయాలని శాస్త్ర నియమం. చైత్ర శుద్ధ నవమి నాడు పునర్వసు నక్షత్రంలో జన్మించాడు శ్రీరాముడు. ఆ పర్వదినాన్ని శ్రీరామనవమిగా ఘనంగా చేసుకుంటారు.

ఈ సందర్భంగా ఊరూవాడా సీతారాముల కల్యాణం జరుపుతారు. ఇలాగే మహా శివరాత్రి సందర్భంగా కూడా శివపార్వతులకు కల్యాణోత్సవం నిర్వహిస్తుంటారు.

**కల్యాణశోభ**

అది... మిథిలా నగరం. ఎప్పుడూ ధీరగంభీరంగా ఉండే జనకమహారాజు భవనం దేదీప్యమానంగా వెలిగిపోతోంది.



## రెండక్షరాలు... రెండు శరాలు

**నారాయణ అష్టాక్షరీ మంత్రంలో 'రా', శివపంచాక్షరీ మంత్రంలో 'మ' అనే అక్షరాలు ఆయా మంత్రాలకు జీవాక్షరాలు. ఈ అక్షరాలు లేకపోతే ఆ మంత్రాలకు జీవం (అర్థం) ఉండదు. ఈ రెండు జీవాక్షరాల సంయోగంతో ఏర్పడిన మహోన్నత మంత్రం 'రామ' నామం. ఈ కారణం వల్లనే రామనామం అన్ని మంత్రాల కన్నా పరమోన్నతమైన పవిత్రతను, శక్తిని పొందింది.**

అవి... కేవలం రెండంటే రెండే అక్షరాలు.

ఆ రెండక్షరాలే యుగయుగాలుగా భారతజాతిని చైతన్యవంతం చేస్తూ అంతులేని చైతన్యాన్ని అందిస్తున్నాయి. ఆ రెండక్షరాలే మోడువారిన హృదయాలను చిగురింపజేస్తున్నాయి.

ఆ రెండక్షరాలే యావద్దేశానికి కీర్తిపతాకంగా వెలుగొందుతున్నాయి. ఆ రెండక్షరాలే ఈ దేశప్రజల్ని సోదర భావంతో ఐకమత్యంగా ఉండేలా తీర్చిదిద్దుతాయి.

రెండక్షరాల పదాలు ఇంకా ఎన్నో ఉన్నా... కేవలం ఆ రెండు అక్షరాలకు మాత్రమే ఎందుకంత శక్తి కలిగింది?

నిజమే! ఆలోచిస్తే... అవి కేవలం రెండు అక్షరాలు మాత్రమే కావు. అనంతమైన విశ్వాన్ని తనలో ఇమిడ్చుకున్న విరాట్పురుషుడికి శక్తిని తమలో నింపుకున్న అనంతమైన శక్తి కేంద్రాలు.

అందుకే ర, మ అనే రెండక్షరాలు భక్తుల పాలిట

తారకమంత్రాలయ్యాయి. దుష్టుల పాలిట యమపాశాలయ్యాయి.

**ఒకసారి తలచినా చాలు**

నాథా! కలియుగంలో మానవులు చాలా అల్పమైన శక్తి కలిగిఉంటారు. విష్ణు సహస్రనామ స్తోత్రాన్ని కూడా పూర్తిగా పారాయణ చెయ్యలేని అశక్తత వారిది. అలాంటప్పుడు ప్రజలు తరించే మార్గం ఉండదా? మొత్తం విష్ణు సహస్రనామ స్తోత్రాన్ని పారాయణ చేసిన ఫలితాన్ని పొందే సూక్ష్మమైన మార్గం లేదా? అంటూ ఓ రోజున పార్వతీదేవి పరమేశ్వరుడిని ప్రశ్నించింది. లేకేం పార్వతీ...

**శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే ।**

**సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే॥**

'శ్రీరామ రామ రామ' అనే ఒక్క నామాన్ని పారాయణ చేస్తే మొత్తం విష్ణు సహస్ర నామాలను పారాయణ చేసిన ఫలితం వస్తుందంటూ 'శ్రీరామ రామ రామ' అనే రామ నామ మంత్రాన్ని ఉపదేశించాడు పరమేశ్వరుడు.

ప్రాచీన సంప్రదాయంలో అంకెలను అక్షరాలతో పోల్చి చెబుతారు. ఈ క్రమంలో 'ర' అనే అక్షరం 2కు సంకేతం. 'మ' 5కు సంకేతం. రామ... అంటే 2×5=10 అవుతుంది. ఒకసారి 'రామ' అంటే 10 ఫలితం వస్తుంది. వరుసగా మూడు సార్లు 'రామ రామ రామ' అంటే 10 × 10 × 10 = 1000 అవుతుంది. అంటే ఒక్కసారి 'శ్రీరామ రామ రామ' అనే నామాన్ని పలికితే 1000 నామాల్ని పారాయణ చేసిన ఫలితం వస్తుందని భావం.

'రా' అనే అక్షరాన్ని ప్రాచీన రోమన్లు సూర్యుడికి సంకేతంగా ఉపయోగించేవారు. 'రా' అంటే సూర్యుడని అర్థం. అలాగే, లాటిన్ భాషలో కూడా 'ర' అనే ప్రత్యయం వెలుగును సూచిస్తుంది. రేడియన్, రేడియం మొదలైన పదాలు ఇందుకు ఉదాహరణ.

'రామ' అనే పదాన్ని పలకటంతోనే పాపాలన్నీ తొలగిపోతాయని **'శ్రీరామ కర్ణామృతం'** స్పష్టంగా ప్రకటిస్తోంది. **రామేతి వర్ణద్వయ మాదరేణ । సదాస్మరన్ ముక్తి ముపైతిజంతుః ॥** 'రా' అనే అక్షరాన్ని పలికేటప్పుడు మన పెదవులు తెరుచుకుంటాయి. దీనివల్ల మనలో ఉండే పాపాలు బయటకు పోతాయి. 'మ' అనే అక్షరాన్ని పలికేటప్పుడు పెదవులు మూసుకుంటాయి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Bhakti+Makarandam+1**

* * *